## కలెక్టర్‌ను మర్యాద పూర్వకంగా కలిసిన డిఆర్ఓ



**ప్రజాపక్షం/కరీంనగర్:** ఇటీవల పదోన్నతిపై ఐఏ ఎస్ హోదా పొందిన కరీంనగర్ జిల్లా రెవెన్యూ అధికారి బి.వెంకటేశ్వర్లు జిల్లా కలెక్టర్ పమేలా సత్పతిని గురువారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్ డిఆర్ఓ బి.వెంకటేశ్వర్లు కు శుభాకాంక్షలు తెలిపారు.


ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి
శుక్రవారం | 30 జనవరి, 2026 | పేజీలు :06


# వనం నుండి జనంలోకి వన దేవతలు

### గద్దెలపై కొలువు తీరిన సమ్మక్క, సారలమ్మ
### మొక్కులు చెల్లించుకునేందుకు పెద్ద ఎత్తున భక్తుల రాక..!

**ప్రజాపక్షం/గొల్లపల్లి :** వనం నుండి జనంలోకి వచ్చిన వన దేవతలైన సమ్మక్క సారలమ్మ తల్లులు గద్దెలపై కొలువదీరారు. జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలంలోని చిల్వాకోడూర్ ఎక్స్ రోడ్ సమీపంలోని ఎక్కల దేవి గుట్ట కింద సమ్మక్క సారలమ్మ గద్దెలు ,జంపన్న వాగు విశాల మైదానంలో నిర్వహించే సమ్మక్క సారలమ్మ జాతరను ఘనంగా జరుపుతున్నారు.మొదటిరోజు సారలమ్మ తల్లి గద్దెకు రావడంతో ప్రారంభమైన జాతర రెండో రోజు సమ్మక్క తల్లి డప్పు చప్పుల్ల మధ్య కోయ పూజారుల సమక్షంలో ,శివసత్తుల పూనకాలతో బందోబస్తు మధ్య సమ్మక్క ను గద్దెకు తీసుకువెళ్లి ప్రతిష్ఠించారు. సమ్మక్క గద్దె పైకి రావడంతో ఇద్దరు వనదేవతలు గద్దెలపై కొలువదీరారు. భక్తులు పెద్ద ఎత్తున వనదేవతలను దర్శించుకునేందుకు తరలివచ్చారు.నిలువెత్తు బంగారం యాట మొక్కులతో మొక్కులు చెల్లించుకున్నారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్సై కృష్ణ సాగర్ రెడ్డి నేతృత్వంలో పోలీస్ సిబ్బంది పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు.భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ,గ్రామ సర్పంచ్ దాసరి తిరుపతి గౌడ్ ఆధ్వర్యంలో సమ్మక్క సారలమ్మ కమిటీ అన్ని ఏర్పాట్లు చేసింది.



### ఎస్‌సి విద్యార్థుల ఉపకార వేతనాల
# నమోదు వేగవంతం

**ప్రజాపక్షం/నస్పూర్ :** జిల్లాలో 5వ తరగతి నుండి 10వ తరగతి వరకు చదువుతున్న షెడ్యూల్డ్ కులాల విద్యార్థుల ప్రీ మెట్రిక్ ఉపకార వేతనాల వివరాలను వెంటనే ఆన్ లైన్ లో నమోదు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ చంద్రయ్య సూచించారు. గురువారం నస్పూర్ లోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో విద్యాశాఖ, బ్యాంకింగ్, తపాలా శాఖ అధికారులతో కలిసి ఆయన సమీక్ష నిర్వహించారు. ఆర్థిక సంవత్సరం ముగుస్తున్నందున వంద శాతం దరఖాస్తుల నమోదు ప్రక్రియను ఐదు రోజుల్లోగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజీవ్ విద్యా దీవెన పథకం కింద ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో 9, 10 తరగతులు చదువుతున్న ఎస్సి విద్యార్థులకు 3,500 రూపాయలు నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో 5 నుండి 8వ తరగతి చదువుతున్న బాలికలకు 1,500 రూపాయలు, బాలురకు 1,000 రూపాయల చొప్పున అందజేయనున్నట్లు వివరించారు. అర్హులైన విద్యార్థులు మీసేవా ద్వారా పొందిన కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలతో పాటు ఆధార్ అనుసంధానమైన బ్యాంకు లేదా పోస్టల్ ఖాతా వివరాలను ఈపాస్ వెబ్ సైట్ లో నమోదు చేయాలని సూచించారు. ధ్రువీకరణ పత్రాలు లేని విద్యార్థులకు వాటిని మంజూరు చేసే బాధ్యతను తహసీల్దార్లు, వసతి గృహ సంక్షేమ అధికారులు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఉప సంచాలకులు చాతరాజుల దుర్గాప్రసాద్, జిల్లా విద్యాధికారి యాదయ్య, తిరుపతి, తపాలా శాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.



# కోల్‌బెల్ట్ వంతెన వద్ద జాతర కోలాహలం

**ప్రజాపక్షం/గోదావరిఖని:** గోదావరిఖని కోల్‌బెల్ట్ వంతెన వద్ద శ్రీసమ్మక్క, సారాలమ్మ జాతర ప్రాంగణమంతా భక్తజనంతో కోలాహలంగా మారింది. గురువారం రాత్రి సమ్మక్కను కోయ పూజారులు ఊరేగింపుగా గద్దె వద్దకు తీసుకువస్తున్న దృశ్యాన్ని చూసేందుకు భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. అమ్మవార్లు గద్దెల వద్దకు చేరడంతో దర్శనం చేసుకునేందుకు, మొక్కులు చెల్లించుకునేందుకు క్యూలైన్‌లో భక్తులు బారులుతీరి ఉన్నారు. ఇక్కడి గోదావరినదిలో పుణ్యస్నానాలు చేసి తలనీలాలు సమర్పిస్తున్నారు. శుక్రవారం భక్తుల రద్దీ మరింత పెరగనున్నది. గోదావరిఖని పట్టణంలోని ప్రజలందరూ జాతర ప్రాంగణ స్థలానికి చేరుకోవడంతో పట్టణమంతా బోసిపోయి ఉంది. కుటుంబసభ్యులతో కలిసి వాహనాల్లో తరలివస్తుండటంతో ఎక్కడ చూసిన రద్దీ కనిపిస్తుంది. అన్ని విభాగాల అధికారులు, జాతర కమిటి నిర్వాహకులు ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు.



# నామినేషన్ కేంద్రాల పరిశీలన

**ప్రజాపక్షం/రామగుండం :** రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలకు సంబంధించి నామినేషన్ల కేంద్రాలను పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష గురువారం సందర్శించారు. కేంద్రాలలో నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ఏవిధంగా కొనసాగుతుందో పరిశీలించారు. దీనికి సంబంధించి వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎన్నికలకు సంబంధించి నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ జిల్లాలో సజావుగా కొనసాగుతుందని కలెక్టర్ తెలిపారు. రామగుండంలోని జడ్పీ ఉన్నత పాఠశాల, గోదావరిఖని సప్తగిరికాలనీలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన కేంద్రాలను జిల్లా అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీతో కలిసి ఆయన తనిఖీ చేశారు. రామగుండం పరిధిలో 60 డివిజన్లకు సంబంధించి 8 కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈనెల 30వ తేదీ వరకు నామినేషన్లను స్వీకరిస్తామని, 31న పరిశీలన పూర్తి చేసి అభ్యర్థుల జాబితాను ప్రకటిస్తామన్నారు. ఫిబ్రవరి 3వ తేదీన ఉపసంహరణ గడువు ఉంటుందని అదే రోజున సాయంత్రం పోటీలో ఉన్న అభ్యర్థుల తుది జాబితా ప్రకటిస్తామన్నారు.



# వెంకటేశ్వరునికి ఎమ్మెల్యే తులాభారం

**ప్రజాపక్షం/ రాయికల్ :** రాయికల్ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి డాక్టర్ మహేందర్ బాబు గురువారం రాయికల్ పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి తన మొక్కును చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ నిలువెత్తు బంగారం ( బెల్లం) తులాబారం సమర్పించారు. రాయికల్ మున్సిపల్ మాజీ కోఆప్షన్ సభ్యులు మహేంద్ర బాబు జగిత్యాల ఎమ్మెల్యేగా డాక్టర్ సంజయ్ కుమార్ 2023లో గెలుపొందాలని వెంకటేశ్వర స్వామి వారిని మొక్కుకోగా ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ నిలువెత్తు బెల్లం జోకి తులాభారం సమర్పించి మొక్కు తీర్చుకున్నారు.

ఎమ్మెల్యే మాట్లాడుతూ రాయికల్ పట్టణ అభివృద్ధి కి నిరంతరం కృషి చేస్తానని గౌరవ ముఖ్యమంత్రి 5కోట్ల SDF నిధులు మంజూరు చేయటం జరిగిందని అన్నారు. రాయికల్ పట్టణ అభివృద్ధి కి నిధులు కేటాయిస్తాననిరాయికల్ పట్టణ వెంకటేశ్వర స్వామి ఆలయ అభివృద్ధి కి నిధులు మంజూరు చేస్తానని అన్నారు.రాయికల్ పట్టణంలో హనుమాన్ ఆలయం,గుడి కోట ఆలయ అభివృద్ధి కి నిధులు మంజూరు చేయటం జరిగిందని తెలిపారు.రాయికల్ పట్టణ అభివృద్ధి కి 15 కోట్లు మంజూరు చేయగా ఇటీవల మంత్రితో కలసి



7 కోట్ల 20 లక్షల అభివృద్ధి పనులకు భూమిపూజ చేయటం జరిగిందన్నారు.మరొక 7 కోట్ల 80 లక్షలతో అతిత్వరలో అభివృద్ధి పనులకు భూమిపూజ చేస్తామన్నారు. అన్నివర్గాల ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి అన్ని వర్గాల సంక్షేమం అభివృద్ధి కోసం కృషి చేస్తా అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ మోర హనుమండ్లు ,మాజీ వైస్ చైర్మన్ గండ్ర రమాదేవి ,అచ్యుత రావు ,పడిగల రవీందర్ రెడ్డి ,కోల శ్రీనివాస్ గౌడ్ ,ఆలయ ఛైర్మెన్ గంగాధర్ ,మహేంద్ర బాబు ,మోర రామ్మూర్తి ,రాయికల్ పట్టణ మండల నాయకులు ,ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు ,తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షుడికి ఘనంగా సన్మానం



**ప్రజాపక్షం/మల్లాపూర్:** మల్లాపూర్ మండల రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షుడిగా ఎన్నికైన డప్పుల నరసయ్యను సిరిపూర్ మాజీ సర్పంచ్ నల్ల బాపు రెడ్డి గురువారం ఘనంగా సన్మానించారు. ఈ మెరకు మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో శాలువాతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోటగిరి ఆనంద్ గౌడ్ తదితరులున్నారు.

## తహసీల్దార్‌కు కాంగ్రెస్ నాయకుల సన్మానం

**ప్రజాపక్షం/మల్లాపూర్ :** మల్లాపూర్ మండలం నూతన తహసిల్దార్ గా ఇటీవలే బాధ్యతలు స్వీకరించిన శ్రీనివాస్ ను మండలానికి చెందిన కాంగ్రెస్ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గురువారం కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. సన్మానించిన వారిలో కాంగ్రెస్ నాయకులు ఎల్క కమలాకర్, డప్పుల నరసయ్య,తదితరులున్నారు.

## మల్యాల మండల సిఎం కప్ పోటీలు ప్రారంభం

**ప్రజా పక్షం/మల్యాల :** జగిత్యాల జిల్లా మల్యాల మండలం తాటిపల్లి గురుకుల పాఠశాలలో గురువారం మండల స్థాయి బాలికల సి ఎం కప్ పోటీలను ఏం ఇ ఓ జయసింహ రావు , ప్రిన్సిపాల్ మానస లతో కలిసి ప్రారంభించారు.ఈసందర్భంగా ఎంఇఓ మాట్లాడుతూ క్రీడల ద్వారా మానసిక ఆరోగ్యం,శారీరక దృఢత్వం పెంపొందుతుందని, రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు అధిక ప్రాధాన్యం ఇస్తుందని దానిలో భాగంగా గ్రామ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు క్రీడలను నిర్వహిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పి ఇ టి లు విశ్వ ప్రసాద్,అంజయ్య,బాబా లక్ష్మీ ,గంగా సాగర్ ,శేఖర్, మధులిక ,అనిల్, నవీన్ ,శ్రావణి లు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎన్నికల నియమావళిని ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

**ప్రజాపక్షం/బైంసా :** మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల నియమావళి (మిడిల్ కోడ్ ఒప్ కండక్ట్) అమలులో ఉన్న సంగతి జిల్లా పోలీస్ శాఖ ఇప్పటికే ప్రజలకు స్పష్టంగా తెలియజేసింది.ఎన్నికల కోడ్ అమలులో ఉన్న సమయంలో ఎలాంటి ర్యాలీలు,రాస్తారోకోలు,ధర్నాలు నిర్వహించరాదని ముందుగానే హెచ్చరించబడింది.అయితే,నిన్న రాత్రి సుమారు 8.30 గంటల ప్రాంతంలో బైంసా పట్టనంలోని జూనియర్ కాలేజీ నుండి లో నిన్న రాత్రి ఎలాంటి ముందస్తు అనుమతి లేకుండా సుమారు 20 నుండి 30 మంది ఎం.ఐ.ఎం పార్టీకి చెందిన వ్యక్తులు బైక్‌లపై ర్యాలీ నిర్వహించినట్లు గుర్తించడం జరిగింది.ఇది ఎన్నికల కోడ్‌కు విరుద్ధమైన చర్యగా పరిగణించి సంబంధిత వ్యక్తులపై చట్టప్రకారం రెండు కేసులు నమోదు చేయడం జరిగింది.ప్రజలందరూ ఎన్నికల నియమావళిని తప్పనిసరిగా పాటించాలని,ముందస్తు అనుమతి లేకుండా ఎలాంటి ర్యాలీలు,రాస్తారోకోలు,ధర్నాలు నిర్వహించ కూడదని జిల్లా పోలీస్ శాఖ మరోసారి విజ్ఞప్తి చేస్తోంది. నియమాలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని బైంసా ఎఎస్‌పి హెచ్చరించారు.

## ఉత్తమ విద్యుత్ ఉద్యోగికి సన్మానం

**ప్రజాపక్షం/బైంసా :** లోకేశ్వరం మండల కేంద్రంలో లైన్మెన్‌గా విధులు నిర్వహిస్తున్న ఎస్.కృపాలన్,తన విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందించినందుకు గాను గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని టి.ఎస్. ఎన్,పి. డి.సి.ఎల్ కార్పొరేట్ కార్యాలయంలో విద్యుత్ శాఖ సీఎం డి.వరుణ్ రెడ్డి చేతుల మీదుగా ఉత్తమ ఉద్యోగ ప్రశంస పత్రాన్ని స్వీకరించిన సందర్భంగా గురువారం వారికి పలువురు సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.భవిష్యత్తులో మరి న్ని ఉత్తమ సేవ పురస్కారాలు పొందాలని వారు ఆకాంక్షించారు.శ్రీ సాయి మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి చైర్మన్ డాక్టర్ ముత్యం



రెడ్డి,ఎగ్గం మాజీ సర్పంచ్ సంజీవరెడ్డి, మూన్నూరు కాపు సంఘం నాయకులు చోండి రాజేశ్వర్,గ్రామీణ వైద్యులు సంక్షే మ సంఘం తాలూకా అధ్యక్షుడు మోహన్ ,నర్సారెడ్డి,మధుసూదన్ రెడ్డి,తదితరులు శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## అధ్యాపకుల ఘన విజయాలు

**ప్రజాపక్షం/బైంసా :** బైంసా పట్టణంలోని గోపాల్ రావు పాటిల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల మరోసారి తన విద్యా ప్రతిభను చాటుకుంది. విద్య, సామాజిక సేవ, పరిశోధన రంగాల్లో కళాశాల అధ్యాపకులు సాధించిన విశేష విజయాలు కళాశాల ప్రతిష్టను రాష్ట్ర స్థాయిలో మరింత ఉన్నతంగా నిలిపాయి. ఈ సందర్భంగా ఇటీవల వివిధ విభాగాల్లో ఉత్తమ అవార్డులు, పదోన్నతులు పొందిన అధ్యాపకులను కళాశాల ప్రాంగణంలో ఘనంగా సన్మానించారు. కళాశాలలోని ఎన్ఎస్ఎస్ విభాగం ద్వారా విద్యార్థుల్లో సేవాభావం, క్రమశిక్షణ, సామాజిక బాధ్యతను పెంపొందించడంలో కీలక పాత్ర పోషించిన ఎ.రాజు,తన సేవలకు గుర్తింపుగా ఎన్ఎస్ఎస్ బెస్ట్ ప్రోగ్రామ్ ఆఫీసర్ అవార్డును స్వచ్ఛత కార్యక్రమాలు, అవగాహన సదస్సులు, రక్తదాన శిబిరాలు,ఫ్రీ హెల్త్ క్యాంపు సామాజిక చైతన్య కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించినందుకు ఈ గౌరవం దక్కడం విశేషం.ఆయన సేవలు విద్యార్థులకు ఆదర్శంగా నిలుస్తున్నాయని పలువురు ప్రశంసించారు.అదేవిధంగా కళాశాల జంతు శాస్త్ర విభాగానికి చెందిన అధ్యాపకులు డా.కోసరి సంతోష్ కుమార్ శాస్త్రీయ పరిశోధనలు,బోధనలో చేసిన విశేష కృష్టికి గాను ఉత్తమ అధ్యాపక అవార్డును సొంతం చేసుకున్నారు.పరిశోధనతో పాటు విద్యార్థుల్లో శాస్రీయ దృక్పథాన్ని పెంపొందించడంలో ఆయన పాత్ర ప్రశంసనీయమని వక్తలు పేర్కొన్నారు.ఇక ప్రభుత్వ పాలన శాస్త్ర విభాగానికి చెందిన డా.జే.భీమారావు,తన అంకితభావం, అనుభవం,దీర్ఘ



కాల సేవలకు గుర్తింపుగా అసోసియేట్ ప్రొఫెసర్‌గా పదోన్నతి పొందారు.నిర్వహించిన ఆయనను ఘనంగా సత్కరించారు.విద్యార్థుల విద్యా ప్రగతి,పోటీ పరీక్షల దిశగా మార్గనిర్దేశం చేయడంలో ఆయన చేసిన కృషి ప్రశంసనీయమని వక్తలు కొనియాడారు.ఈ పదోన్నతి కళాశాలకు గర్వకారణంగా నిలిచిందని అధ్యాపక బృందం అభిప్రాయపడింది. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్ శివరంజని, టి. జి.ఎస్.డబ్ల్యూ,ఆర్.జే.సి ప్రిన్సిపాల్ సుమలత, సీపీడీసీ చైర్మన్ డా.నగేష్,జనరల్ సెక్రటతరీ,మనోజ్ కుమార్, మోసిన్,నిఖిల్,కళాశాల ప్రిన్సిపాల్ కర్రోళ్ల బుచ్చయ్య,వైస్ ప్రిన్సిపాల్ రఘునాథ్,కళాశాల అధ్యాపక బృందం అలాగే ముధోల్ డిగ్రీ కళాశాల అధ్యాపక బృందం పాల్గొని అవార్డు గ్రహీతలను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా కళాశాల బైంసా అధ్యాపకులు కేవలం బోధనకే పరిమితం కాకుండా సమాజ సేవ,పరిశోధన రంగాల్లోనూ ముందుండటం గర్వకారణం ఇలాంటి విజయాలు విఈ ఘన విజయాలు కళాశాలకు మాత్రమే కాకుండా బైంసా ప్రాంతానికే గర్వకారణంగా నిలిచాయి.

## యువత కోసం యువ మండల్ వికాస్ అభియాన్




**ప్రజాపక్షం/గొల్లపల్లి :** జిల్లాలోని వివిధ మండలాలలోని గ్రామీణ యువతను ఏకం చేసి వారిని అభివృద్ధి పథంలో నడిపించడమే లక్ష్యంగా మై భారత్ ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో యువ మండల్ వికాస్ అభియాన్ కార్యక్రమాన్ని 5రోజులలో ,గొల్లపల్లి ,పెగడపల్లి ,బుగ్గారం 3 మండలాల్లోని 50 గ్రామాల్లో యువజన నాయకులకు యూత్ అవగాహన కార్యక్రమం నిర్వహిస్తామని ఉమ్మడి జిల్లా డి వై ఓ వెంకట్ రాంబాబు అన్నారు.ఈ సందర్భంగా గురువారం మండలాల్లో యువజన నాయకులకు యూత్ అవగహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. దీనివల్ల భవిష్యత్తులో మై భారత్ నిర్వహించే ప్రతిష్టాత్మక కార్యక్రమాల్లో గ్రామీణ యువత చురుగ్గా పాల్గొనే అవకాశం కలుగుతుందని వారు పేర్కొన్నారు . ఈ కార్యక్రమంలో చైల్డ్ మ్యారేజ్ ప్రాజెక్ట్ కో ఆర్డినేటర్ భూమేష్ , ప్రోగ్రాం ఆర్గనైజర్ మారం గణేష్, యూత్ మెంబెర్స్ తువ్వ రాము, హరీష్, మనోజ్,తదితరులు పాల్గొన్నారు.

## అధికార దుర్వినియోగంపై ఉన్న శ్రద్ధ ఆరు గ్యారంటీల అమలులో లేదు

**ప్రజాపక్షం/జగిత్యాల రూరల్ :** తెలంగాణ రాష్ట్ర సాధకుడు తెలంగాణ జాతి పిత కేసీఆర్ కి సిఐటి నోటీసులు ఇవ్వడాన్ని జగిత్యాల జిల్లా మాజీ జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత తీవ్రంగా ఖండించారు. స్వరాష్ట్ర స్వప్నాన్ని సాకారం చేసి, దశాబ్దకాలం పాటు తెలంగాణను దేశంలోనే అగ్రగామిగా నిలిపిన కేసీఆర్ పై అలాంటి చరిత్రాత్మక నాయకుడిపై బురద చల్లాలనే ప్రయత్నంలోనే కెసిఆర్ కి సిట్ నోటీసులు ఇచ్చారని ఆమె అన్నారు. డైవర్షన్ పాలిటిక్స్ చేస్తూ మున్సిపల్ ఎలక్షన్లలలో లబ్ధి చేకూరాలని రేవంత్ రెడ్డి ప్రయత్నిస్తున్నారని మాజీ జడ్పీ చైర్మన్ దావ వసంత అన్నారు. కెసిఆర్ ప్రతిష్ట దిగజార్చాలని చూస్తే ఆయన ప్రతిష్ట అంతకంతకు పెరుగుతుందని ఆమె అన్నారు. ప్రజలన్నీ గమనిస్తున్నారని యావత్ తెలంగాణ రాష్ట్రమంతా కేసీఆర్ వైపు ఉందని సీఎం రేవంత్ రెడ్డికి కాంగ్రెస్ ప్రభుత్వంకి ప్రజలు త్వరలోనే తగిన బుద్ధి చెబుతారని జగిత్యాల జిల్లా మాజీ జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత అన్నారు.

## ప్రతి కార్యకర్తకు సముచిత స్థానం కల్పిస్తాం

**ప్రజాపక్షం/మల్లాపూర్ :** బిఆర్ఎస్ పార్టీ పటిష్టతకు కష్టపడి పని చేసే ప్రతీ కార్యకర్తకు సముచిత స్థానం ఉంటుందని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అన్నారు. ఈ మేరకు బిఆర్ ఎస్ పార్టీ రత్నాపూర్ గ్రామ శాఖ అధ్యక్షుడిగా ఎన్నికైన పట్నం చిన్న మల్లయ్య, ఉపాధ్యక్షులుగా బండారు లింగం ప్రధాన కార్యదర్శిగా దేవ బక్కన్న యూత్ అధ్యక్షుడుగా కుషన్ పల్లి మహంత్ ,లు గురువారం ఎన్నిక కాగా వారిని మెట్పల్లి పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే ఘనంగా సన్మానించారు. గురువారం ఎమ్మెల్యేను మర్యాద పూర్వకంగా కలిసి ఎన్నికకు సహకరించినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ప్రతీ కార్యకర్తకు అండగా ఉంటామని ఎమ్మెల్యే భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో రైతుబంధు సమితి మాజీ జిల్లా సభ్యుడు డీలర్ మల్లయ్య, నల్ల రాజన్న, లింగమూర్తి, పట్నం రమేష్, మహేష్ ,వెంకటేష్ ,దేవన్న ,లింగం ,మహేష్, ఉన్నారు.

## నిరుపేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

**ప్రజాపక్షం/మల్లాపూర్ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా అందజేస్తున్న రేషన్ కార్డులను మండలంలోని గుండంపల్లి గ్రామంలో లబ్ధిదారులకు గురువారం పంపిణీ చేశారు. గత 10 సంవత్సరాలలో రేషన్ కార్డులు మంజూరు కాక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి నిరుపేదలకు భరోసా కల్పిస్తూ రేషన్ కార్డులను అందిస్తుందని స్థానిక నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ డప్పుల పద్మా నరసయ్య, ఏఎంసి చైర్మన్ పుష్పలత, మాజీ సర్పంచ్ లక్ష్మి రెడ్డి కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు నాసం తిరుపతి, నాయకులు మిద్దె అంజయ్య,గంగాధర్ ,విజయ్ ,కిరణ్, రాజేష్,శివమణి ,రంజిత్, తదితరులున్నారు.

# గోయల్‌వాడలో సమ్మక్క ఆగమనం

ప్రజాపక్షం/అంతర్గాం: పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం గోయల్‌వాడ సమీప గోదావరినది తీరాన జరుగుతున్న శ్రీసమ్మక్క, సారాలమ్మ జాతర ప్రదేశం భక్తజన సంద్రంగా మారింది. గురువారం రాత్రి కోయ పూజారులు కంకవనం నుంచి డప్పుచప్పుళ్లతో ఊరేగిం పుగా సమ్మక్కను గద్దె వద్దకు కోలాహలంగా తోడ్కొని వచ్చారు. సమ్మక్క ఆగమనాన్ని చూసేందుకు వేలాది మంది భక్తులు పిల్లాపాపలతో కలిసి వాహనాల్లో జాతర వద్దకు తరలివచ్చారు. బుధవారం రాత్రి సార లమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజులను గద్దెల వద్దకు తీసుకొని రావడంతో అమ్మవార్ల దర్శనం కోసం భక్తులు అధిక సంఖ్యలో తరలివస్తున్నారు. వనదేవతల ప్రతిష్ఠ కార్యక్రమాన్ని తిలకించేందుకు భక్తులు పోటీ పడ్డారు. అత్యంత భావోద్వేగంతో సాగిన ఈ ఊరేగిం పులను చూసి భక్తులు అమ్మవార్లకు జేజేలు పలికారు. సమ్మక్క ఆగమనం తర్వాత అమ్మవార్లకు మొక్కులు చెల్లించుకునేందుకు భక్తులు క్యూలైన్‌లో బారులు తీరారు. భక్తులకు ఏలాంటి ఇబ్బందులు తలెత్తకుండా జాతర కమిటీ చైర్మన్ గీట్ల శంకర్‌రెడ్డి, ఈ.వో రాజ్‌కు మార్, కమిటీ సభ్యులు నిరంతరం పర్యవేక్షణ చేస్తు



న్నారు. ఈ కార్యక్రమంలో గోయల్‌వాడ సర్పంచి కొలి పాక చంద్రారెడ్డి, జాతర కమిటి నిర్వాహకులు, పలు వురు అధికారులు పాల్గొన్నారు.

## తహసీల్దార్, ఎంపిడిఒ కార్యాలయలకు భూమి పరిశీలన



ప్రజాపక్షం/వీర్నపల్లి: మండల కేంద్రంలో నూతన తహసీల్థార్, ఎంపీడీఓ కార్యాలయ నిర్మా ణాలకు రైతు వేదిక పక్కన ఉన్న గ్రామ పంచాయ తికి సంబంధించిన స్థలాన్ని గురువారం మండల అధికారులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఇంచార్జి తహసీల్దార్ ముక్తార్ పాషా మాట్లాడుతూ ఎమ్మార్వో, ఎంపీడీఓ ఆఫీస్‌లకు 20 గుంటల భూమిని పరిశీలించి ఉన్నత అధికారులకు నివేదిక అందిస్తామని తెలిపారు. ఉన్నత అధికారులు నివే దిక పరిశీలించిన వెంటనే కార్యాలయల నిర్మా ణాల ఏర్పాటు ప్రక్రియ మొదలు అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీలేఖ, సర్పంచ్ మల్లారపు జ్యోత్స్న అరుణ్‌కుమార్, ఉప సర్పంచ్ జక్కుల నరేష్, సెస్ డైరెక్టర్ మాడ్గుల మల్లేశం, ఏఎంసీ వైస్ చైర్మన్ లెంకల లక్ష్మణ్, మాజీ సర్పంచ్ పాటి దినాకర్, వార్డు సభ్యులు, గ్రామస్తులు, గ్రామ పెద్దలు, మండల నాయకులు పాల్గొన్నారు.

## హుజురాబాద్‌లో ఉద్రిక్తత...

ప్రజాపక్షం/హుజురాబాద్ : నియోజకవర్గ కేంద్రంలో గురువారం సాయంత్రం తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు చోటు చేసుకున్నాయి. ఎమ్మెల్యే స్వగ్రామం వీణవంకలోని మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ దర్శనానికి వెళ్లేందుకు సిద్ధమైన ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి కుటుంబాన్ని పోలీ సులు అప్రజాస్వామికంగా తన క్యాంపు కార్యాలయం సమీపంలో కరీంనగర్ వరంగల్ ప్రధాన రహదారిపై అడ్డుకోవడం స్థానికంగా పెనుదుమారం రేపింది. వీణ వంక మండల కేంద్రంలో నిర్వహిస్తున్న సమ్మక్క సార లమ్మ జాతరకు తన కుటుంబ సభ్యులతో కలిసి గురు వారం సాయంత్రం బయలుదేరిన ఎమ్మెల్యేను ఆయన క్యాంప్ కార్యాలయం (కేసిక్యాంప్) వద్దే పోలీసులు భారీ బందోబస్తుతో నిలిపివేశారు. ఈ క్రమంలో ఎమ్మె ల్యేతో పాటు ఉన్న స్థానిక (వీణవంక) దళిత మహిళా సర్పంచ్ దాసరపు సరోజనను సైతం పోలీసులు అడ్డుకో వడంతో ఇది దళిత ప్రజా ప్రతినిధిని ఘోరంగా అవమా నించడమేనని బిఆర్‌ఎస్ శ్రేణులు ఆగ్రహం వ్యక్తం చేశాయి. కరీంనగర్ సిపి ఆదేశాల మేరకు ఈ చర్యలు తీసుకుంటున్నామని పోలీసులు చెప్పడంతో పరిస్థితి ఒక్కసారిగా వేడెక్కింది. భక్తిభావంతో మొక్కులు చెల్లించు కోవడానికి వెళ్తున్న తనను, తన కుటుంబ సభ్యులను ఏ చట్టం ప్రకారం అడ్డుకుంటున్నారని ఎమ్మెల్యే పోలీసు లను నిలదీశారు. పోలీసుల తీరుకు నిరసనగా ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి కరీంనగర్ హన్మకొండ ప్రధాన రహదా రిపై బైటాయించి ధర్నాకు దిగారు. విషయం తెలుసు కున్న బిఆర్‌ఎస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు భారీ సంఖ్యలో అక్కడికి చేరుకోవడంతో పోలీసులు, నిరసన కారులకు మధ్య తీవ్రస్థాయిలో వాగ్వాదం జరిగింది.

## టెట్ మినహాయింపు కోరుతూ ఫిబ్రవరి 5న చలో ఢిల్లీ

ప్రజాపక్షం/జగిత్యాల రూరల్ : సీనియర్ ఉపాధ్యాయు లకు ఉపాధ్యాయ అర్హత పరీక్ష నుండి మినహాయింపు ఇవ్వాలని, సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ ఫిబ్రవరి 5 న దేశ రాజధాని ఢిల్లీలో నిర్వహించే మార్చ్ టూ పార్లమెంట్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని టీ.ఎస్.యు.టి.ఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు తిరుకోవెల శ్యామ్ సుందర్, అంబటి భుమేశ్వర్ పిలుపు నిచ్చారు. ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులకు ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు కల్పించాలని, నూతన జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేయాలని, పాఠశాలల మూసివేత, విలీనం నిలిపివేసి, ఉపాధ్యాయ ఖాళీలను భర్తీ చేయాలని, కాంట్రాక్టు, తాత్కాలిక ఉద్యోగులకు కనీస వేతనాలు అమలు చేయాలని తదితర డిమాండ్లతో జాతీయ ఉపాధ్యాయ ఫెడరేషన్ల పిలుపు మేరకు ఫిబ్రవరి 5న నిర్వహించే పార్లమెంట్ మార్చ్ కార్యక్రమానికి ఉపా ధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పిలుపుని చ్చారు. ఉపాధ్యాయులుఅందరూ ఫిబ్రవరి 5 గురు వారం తేదీన ఉదయం 10 గంటలకు జంతర్ మంతర్ వద్దకు చేరుకోవాలని కోరారు. జంతర్ మంతర్ వద్ద జరిగే నిరసన కార్యక్రమంలో పార్లమెంట్ సభ్యులు, వివిధ జాతీయ సంఘాల నాయకులు,తదితరులు పాల్గొంటారని పేర్కొన్నారు.

## ఆదర్శ పాఠశాలలో ప్రవేశాలకు దరఖాస్తుల స్వీకరణ



ప్రజాపక్షం/గొల్లపల్లి : జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో ఆరవ తరగతి నుండి పదవ తరగతి వరకు 2026 27 విద్యా సంవత్సరం ప్రవేశాల కోసం దరఖాస్తుల స్వీకరణ మొదలైందని ప్రిన్సిపల్ సుంకరి రవి తెలి పారు.ఆన్ లైన్ ద్వారా ఆరవ తరగతి ప్రవేశాలతో పాటు ఏడవ తరగతి నుండి పదవ తరగతి వరకు ఖాళీగా ఉన్న సీట్ల కోసం జనవరి 28 నుంచి ఫిబ్ర వరి 28 వరకు ఆన్ లైన్ లో దరఖాస్తులు చేసుకో వాలని పేర్కొన్నారు.ఆన్ లైన్, దరఖాస్తు రుసుము ఓసి రూ.200/ బిసి /ఎస్సీ /ఎస్టి /పిడబ్ల్యుడి /టి డబ్ల్యు ఎస్ వాళ్లకు రూ.125/కట్టాల్సి ఉంటుం దని తెలిపారు.ఏప్రిల్ 29 న ఆరవ తరగతి ప్రవేశ పరీక్ష ఉదయం 10 నుండి 12 గంటల వరకు,ఏడవ తరగతి నుండి పదవ తరగ తికి,మధ్యాహ్నం రెండు నుంచి నాలుగు గంటల వరకు ప్రవేశ పరీక్షలు నిర్వహిస్తారని వెల్లడిం చారు.దరఖాస్తు చేయుటకు వెబ్ సైట్ https://tgms.telangana.give.in లోకి వెళ్లా లని తెలిపారు.మరిన్ని వివరాల కొరకు పాఠశా లలో సంప్రదించాలని కోరారు.

## రెండేళ్లలో ఏమీ చేయని ప్రభుత్వాలు రానున్న మూడేళ్లలో ఏం చేస్తుది?

ప్రజాపక్షం/కరీంనగర్: రెండేళ్ల కాలంలో తెలంగాణ రాష్ట్రాన్ని అభి వృద్ధి చేయని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రానున్న మూడేళ్లలో ఏమి అభివృద్ధి చేస్తాయని మాజీ మంత్రి కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ విమర్శిం చారు. గురువారం 47వ 21వ డివి జన్ల బారాస అభ్యర్థులు చల్ల స్వరూప రాణి, చల్ల హరిశంకర్ ల నామినేషన్ కార్యక్రమానికి వారు ముఖ్యఅతిథిగా



హాజరయ్యారు. మొదటగా రాంనగర్లోని రమా సహిత సత్యనారాయణ స్వామి ఆలయంలో వారు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం డప్పు చప్పుల మధ్య భారీ ర్యాలీగా బయలుదేరి వెళ్లి నామినేషన్ వేశారు. ఈ కార్య క్రమంలో పాల్గొని డివిజన్ ప్రజల ఉద్దేశించి ఎమ్మెల్యే గంగుల మాట్లాడారు. ఈ రెండేళ్ల కాలంలో తెలంగాణ రాష్ట్రానికి కరీంనగర్ నగరానికి కేంద్ర, రాష్ట్ర ప్రభు త్వాలు రెండు రూపాయిలు కూడా తీసుకు రాలేదని, పొన్నం ప్రభాకర్, బండి సంజయ్ నగరానికి ఒక్క రూపాయి కూడా తీసుకురాలేదన్నారు. 1650 కోట్ల రూపాయలతో బిఆర్‌ఎస్ పార్టీ ప్రభుత్వ హయాంలో నగరాన్ని అద్భుతంగా అభివృద్ధి చేశామన్నారు. డిప్యూటీ మేయర్ గానే ఇంత అభివృద్ధి చేస్తే, మళ్లీ బిఆర్ ఎస్ పార్టీ మేయర్ పీఠం కైవసం చేసుకున్న తర్వాత, ఒక మేయర్ గా మీ డివిజన్లను ఎంతో అభివృద్ధి చేస్తారని తెలి పారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గంగుల వెంట ఆయన సోదరుడు గంగుల సుధాకర్, బిఆర్‌ఎస్ పార్టీ నాయకులు డివిజన్ ప్రజలు పాల్గొన్నారు.

## వేంనూర్ జాతరకు తరలివచ్చిన జనం

ప్రజాపక్షం/పాలకుర్తి:పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండలం కుక్కలగూడూర్‌వేంనూర్‌లో జరుగుతున్న శ్రీసమ్మక్క, సారాలమ్మ జాతరకు భక్తజనం గురువారం తరలివచ్చారు. సమ్మక్క, సారాలమ్మలు గద్దెల వద్దకు చేరడంతో అమ్మవార్లను దర్శనం చేసుకునేందుకు భక్తులు బారులు తీరారు. వనదేవతలకు మొక్కులు చెల్లించి పూజలు చేశారు. రామగుండం ఎమ్మెల్యే మక్క న్‌సింగ్ సతీమణి మనాలి ఠాకూర్ జాతరను సందర్శిం చారు. ఈ సందర్భంగా ఆమెను కుక్కలగూడూర్ సర్పంచి మేడం దేవమ్మ, వేంనూర్ సర్పంచి కోల లతల తోపాటు జాతర కమిటీ నిర్వాహకులు శాలువాతో సత్క రించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గంగాధర రమేష్‌గౌడ్, రామగుండం వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ తిరుపతి, గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 12 సార్వత్రిక సమ్మెలో భవన నిర్మాణ కార్మికులు



ప్రజాపక్షం/కరీంనగర్: కేంద్ర ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికుల 3 చట్టాలను రద్దు చేసి సోషల్ సెక్యూరిటీ కోడ్ లో చేర్చడం వల్ల భవన నిర్మాణ కార్మికుల వెల్ఫేర్ బోర్డు పథకాలు నిర్వీర్యం అవుతా యని, లేబర్ అధికారులు ద్వారా కాకుండా ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు నిధులను అప్పగించే విధానం నిరసిస్తూ కేంద్ర, రాష్ట్ర కార్మిక సంఘాలు చేపట్టిన సార్వత్రిక సమ్మె విజయవంతం లో భవన నిర్మాణ కార్మికులు భాగస్వాములు అవుతారని జిల్లా డిప్యూటీ లేబర్ కమిషనర్ కోలా ప్రసాద్ కు సమ్మె నోటీస్ తెలం గాణా బిల్డింగ్ అండ్ అథర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ సిఐ టియూ ఆధ్వర్యంలో అందించారు. ఈ కార్యక్రమంలో యూని యన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎడ్ల రమేష్, జిల్లా అధ్యక్షుడు కదిరే రమేష్, జిల్లా కోశాధికారి వట్టి జగదీష్,జిల్లా నాయకులు సత్యనా రాయణ పాల్గొన్నారు.

## బసంత్‌నగర్ రామాలయంలో చోరీ



ప్రజాపక్షం/పాలకుర్తి : పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండలం బసం త్‌నగర్‌లోని శ్రీ కోదండ రామాలయంలో గుర్తుతెలియని వ్యక్తులు శ్రీసీతారామ, లక్ష్మ ణ, హన్మంతుడి విగ్రహాలకు చెందిన వెండి ఆభ రణాలను బుధవారం అర్ధరాత్రి ఎత్తుకెళ్లారు. దొంగలు గుడి తలు పులు పగులగొట్టి విగ్రహాలపై ఉన్న వెండి హస్తాలు, కిరీటం, సీతమ్మ మెడలో ఉన్న బంగారు పుస్తెలు ఎత్తుకెళ్లారు. గుడిలో సీసీ కెమరాలు లేకపోవడంతో చోరీ వివరాలు తెలియరాలేదు. గురు వారం బసంత్‌నగర్ పోలీసులు విచారణ చేపట్టారు. కాగా, బసంత్ నగర్‌లోని అల్ట్రాటెక్ సిమెంట్ కర్మాగారం ఉద్యోగులు, కార్మికులు తగిన జాగ్రత్తలు పాటించాలని కర్మాగారం హెడ్(హెచ్.ఆర్.) పి.పార్థసారథి సూచించారు. సమ్మక్క, సారాలమ్మ జాతరలకు, ఊర్లకు వెళ్లే సమయంలో స్టాఫ్, వర్కర్స్ కాలనీలలోని ఇళ్లలో బంగారం, వెండి అభరణాలు ఉంచకూడదని, దొంగతనాలు జరగ కుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, ఈ విషయంలో అందరూ అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.

## ఈసాలతక్కళ్లపల్లిలో గద్దెకు చేరిన సమ్మక్క



ప్రజాపక్షం/పాలకుర్తి : పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండలం ఈసా లతక్కళ్లపల్లిలో గురువారం సాయంత్రం సమ్మక్కను కోయ పూజా రులు గద్దె వద్దకు చేర్చారు. ఈ సందర్భంగా డప్పుచప్పుళ్లతో చేప ట్టిన ఊరేగింపులో ప్రజలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. సారాలమ్మ, సమ్మక్కలు గద్దెల వద్దకు రావడంతో అమ్మవార్ల దర్శ నాలు చేసుకునేందుకు భక్తులు పెద్ద ఎత్తున జాతర వద్దకు చేరుకుం టున్నారు. వనదేవతలను దర్శనం చేసుకొని మొక్కులు చెల్లించు కుంటున్నారు. రామగుండం ఎమ్మెల్యే సతీమణి మనాలి ఠాకూర్ జాతరను సందర్శించి అమ్మవార్లకు మొక్కులు చెల్లించారు. భక్తు లకు ఏలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని జాతర కమిటి నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి బండి శ్రీనివాస్‌గౌడ్, రామగుండం వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ గాలిపెల్లి తిరుపతి, మాజీ ఎంపీపీ గంగాధరి రమేష్‌గౌడ్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఆర్మూర్, భీమ్‌గల్‌లో నామినేషన్ల కేంద్రాలను సందర్శించిన కలెక్టర్

**ప్రజాపక్షం/భీమ్‌గల్ :** ఆర్మూర్, భీమ్‌గల్ మున్సిపల్ పట్టణాలలో ఏర్పాటు చేసిన నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను కలెక్టర్ ఇలా త్రిపాఠి గురువారం సందర్శించారు. నామపత్రాల స్వీకరణ నిబంధనలకనుగుణంగా పూర్తి చేశారా, వార్డు స్థానాలకు ఎన్ని నామినేషన్లు దాఖలయ్యాయి. తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. నామపత్రాలు తెలుగు, ఆంగ్లం, హిందీ భాషలలో అందుబాటులో ఉన్నాయా అని పరిశీలించారు. ఆర్మూర్‌లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కొనసాగుతున్న నామినేషన్ల స్వీకరణ కేంద్రంలో పలు లోపాలను గమనించి కలెక్టర్ సంబంధిత అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏవైనా సందేహాలుంటే పై అధికారులను సంప్రదించి నివృత్తి చేసుకోవాలని, అనవసర తప్పిదాలకు తావు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఎక్కడైనా రీపోలింగ్‌కు అవకాశం కల్పిస్తే సంబంధిత మున్సిపల్ కమీషనర్లను బాధ్యులుగా పరిగణిస్తామన్నారు. నామినేషన్ల పరిశీలన (స్క్రూటినీ) ప్రక్రియలో నిబంధనలను తు.చ. తప్పక పాటిస్తూ జాగ్రత్తగా నిర్వహించాలన్నారు.



చివరి రోజైన శుక్రవారం అధిక సంఖ్యలో నామినేషన్లు దాఖలయ్యే అవకాశాలున్నందున, ఎలాంటి గందరగోళానికి తావు లేకుండా అప్రమత్తతతో విధులు నిర్వహించాలని హితవు పలికారు. కాగా ఎన్నికల సంఘం నిర్ధేశించిన మార్గదర్శకాలకనుగుణంగా ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించేలా చర్యలు తీసుకున్నామని, ప్రశాంత వాతావరణంలో సజావుగా ఎన్నికలు జరిగేందుకు అందరూ సహకరించాలని కోరారు. అభ్యర్థులు అన్ని పార్టీల వారు ఎన్నికల నియమావళిని తు.చ తప్పక పాటించాలన్నారు. ఆయా పార్టీల అభ్యర్థులుగా నామినేషన్లు దాఖలు చేస్తున్న వారు నిర్ణీత గడువులోపు బిఫారం సమర్పించాలని లేని పక్షంలో వారిని స్వతంత్ర అభ్యర్థులుగా పరిగణించటంజరుగుతుందని తెలిపారు. కలెక్టర్ ఆర్మూర్ సబ్‌కలెక్టర్ అభిగ్యాన్ మాల్వియా, ఆర్మూర్, భీమ్‌గల్ మున్సిపల్ కమీషనర్లు ఉమా మహేశ్వర గంగాధర్, అధికారులు ఉన్నారు.

## నామినేషన్ దాఖలు చేసిన మాజీ చైర్ పర్సన్



**ప్రజాపక్షం/బోధన్:** తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ ఎన్నికల నామినేషన్ ప్రక్రియలో భాగంగా బోధన్ పట్టణంలోని మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ రెండవ రోజు కొనసాగుతుంది. మొదటి రోజు నామినేషన్లు దాఖలు చేయడానికి ఎవరు మొగ్గు చూపలేదు. రెండవ రోజు నామినేషన్ల ప్రక్రియలో కాంగ్రెస్ పార్టీ నాయకుల మొదటి నామినేషన్, 35 వార్డు అభ్యర్థి మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ తూము పద్మావతి, 25వ వార్డు అభ్యర్థి తూము శరత్ రెడ్డిలు నామినేషన్లు వేశారు. వారే నామినేషన్ల పత్రాలు ఎన్నికల అధికారులకు సమర్పించారు.

## లైబ్రేరియన్ రమాదేవి సేవలు అభినందనీయం

**ప్రజాపక్షం/బోధన్:** బోధన్ పట్టణంలోని గ్రంథాలయ గ్రంథ పాలకురాలు రమాదేవి మస్తాన్ రావు గ్రంథాలయానికి అందించిన సేవలు అభినందనీయమని జిల్లా గ్రంథాలయ ఛైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి అన్నారు. గురువారం గ్రంథ పాలకురాలు రమాదేవి పదవి విమరణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జ్యోతి ప్రజ్వాలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం జిల్లా గ్రంథాలయ ఛైర్మన్ రాజిరెడ్డి మాట్లాడుతూ... గ్రంథాలయంలో వసతులు సమకూర్చేందుకు తనవంతు పాత్ర పోషించిందని అన్నారు. గ్రంథాలయంలో వారి సేవలు అభినందనీయమని కొనియాడారు. అనంతరం గ్రంథ పాలకురాలు రమాదేవికి మస్తాన్ రావు దంపతులకు శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## కెసిఆర్‌కు నోటీసులు ఇవ్వటం తెలంగాణ అస్తిత్వానికి అవమానం

### కుంభకోణాల నుండి ప్రజల దృష్టి మళ్లించడానికి ఈ డ్రామాలు

**ప్రజాపక్షం/భీమ్‌గల్ :** తెలంగాణ సాధకుడు కేసీఆర్‌కు సిట్ నోటీసులు ఇవ్వడాన్ని నిరసిస్తూ వేల్పూర మండల కేంద్రంలో బీఆర్ఎస్ కార్యకర్తలతో కలిసి రేవంత్‌రెడ్డి దిష్టి బొమ్మ తగలబెట్టి నిరసన మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి తెలిపారు. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి దేశంలోనే నెంబర్ వన్ రాష్ట్రంగా నిలబెట్టిన తెలంగాణ జాతిపిత కేసీఆర్‌కు సిట్ నోటీసులు ఇవ్వటాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామని వేముల అన్నారు. సిఎం రేవంత్ రెడ్డి కక్ష్యసాధింపు చర్యలు పరాకాష్టకు చేరాయని మండిపడ్డారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేక, పాలనను గాలికి వదిలేశారని విమర్శించారు. ప్రజల దృష్టిని మళ్లించటానికే కాళేశ్వరం కమీషన్లని, సిట్ అని, ఫోన్ ట్యాపింగ్ అని రకరకాల పేర్లతో కేటీఆర్, హరీష్‌రావు, సంతోష్‌రావు ఇప్పుడు ఏకంగా కేసీఆర్‌ను వేధిస్తున్నారని ఆరోపించారు. ప్రస్తుత మంత్రివర్గాన్ని 'దండు పాళ్యం బ్యాచ్'గా అభివర్ణిస్తూ వారు రోజుకో కుంభకోణానికి పాల్పడుతున్నారని తీవ్ర ఆరోపణలు చేశారు. దొరికింది దొరికినట్లు రాష్ట్రాన్ని దోచుకు తింటున్నారని విమర్శించారు. మాజీ మంత్రి హరీష్‌రావు ఇప్పటికే బొగ్గు స్కామ్, సోలార్ పవర్ స్కామ్, సింగరేణి డీజిల్ స్కామ్, ఎక్సైజ్ (మద్యం) స్కామ్‌లను బయటపెట్టారని గుర్తు చేశారు. ఈ స్కామ్‌ల నుండి తప్పించుకోవడానికి ప్రజల దృష్టి మరల్చడానికి కేసీఆర్కు నోటీసుల పేరుతో డ్రామాలు ఆడుతున్నారన్నారు. వృద్ధులు, వితంతువులు, బీడీ కార్మికులకు పెన్షన్లను 200 నుండి 2000 చేసిన ఘనత కేసీఆర్‌దని, రైతులకు 24 గంటల కరెంట్, సాగునీరు, ఎరువులు, రైతుబంధు అందించి రైతులను ఆదుకున్న గొప్ప నాయకుడు కేసీఆర్ అని కొనియాడారు. కోట్లాది మంది ప్రజలను కంటికి రెప్పలా కాపాడుకున్న నాయకుడిని పోలీసులను అడ్డం పెట్టుకుని అవమానించడం దారుణమన్నారు. బీఆర్ఎస్ నాయకులు పని చేయకుండా కేసుల చుటూట తిరిగేలా చేయాలనే కుట్రతోనే రేవంత్‌రెడ్డి ఈ చర్యలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. కేసీఆర్‌ను వేధిస్తే ఆ ఉసురు ఈ ప్రభుత్వానికి రేవంత్‌రెడ్డికి తగలకుండా పోదని హెచ్చరించారు.వైపే ఉన్నాయని ఈ కక్ష్యసాధింపు చర్యలకు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని స్పష్టం చేశారు. యావత్ తెలంగాణ సమాజం బీఆర్ఎస్ పార్టీ కేసీఆర్ వెంటే ఉంటుందని తెలిపారు.

## గుర్తు తెలియని చిన్నారి మృతదేహం లభ్యం

### చిన్నారి మృతిపై పలు అనుమానాలు



**ప్రజాపక్షం/ఎడపల్లి:** డి46 నిజాంసాగర్ కాలువలో సుమారు 8ఏండ్ల ఓ గుర్తు తెలియని చిన్నారి మృతదేహం లభ్యమైన ఘటన గురువారం నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలంలో చోటుచేసుకుంది. ఘటన వివరాలు ఇలా ఉన్నాయి. గురువారం మధ్యాహ్నం కెనాల్ నీటిలో కొట్టుకొని వస్తున్న బాలిక మృతదేహాన్ని గమనించి స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు. బాలికను ఎవరైనా హత్య చేసి కాలువలో పడేశారా..? లేక మరేఇతర కారణాలు ఉండవచ్చా..? అనే కోణంలో పోలీసులు విచారణ చేస్తున్నారు. బాలిక విషయాలు తెలిస్తే మృతి గల కారణాలు తెలిసే అవకాశాలు ఉన్నాయి. ఘటన స్థలాన్ని బోధన్ రూరల్ సీఐ విజయ్ బాబు, ఎస్సై రమ, పోలీస్ సిబ్బంది పరిశీలించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకొని అన్నీ కోణాలు దర్యాప్తు చేస్తున్నారు. బాలిక సమాచారం ఎవరికైనా తెలిస్తే వెంటనే ఎడపల్లి పోలీస్ స్టేషన్‌కు తెలియచేయాలని పోలీసులు సూచించారు.

## బైక్ అదుపుతప్పి యువకుడు మృతి



**ప్రజాపక్షం / కాసిపేట :** బైక్ అదుపుతప్పి కిందపడిన ఘటనలో ఓ యువకుడు అక్కడికక్కడే మృతి చెందాడు. కాసిపేట మండల పరిధిలోని బుగ్గగూడెం డంపింగ్ యార్డ్ సమీపంలో గురువారం తెల్లవారుజామున ఈ ప్రమాదం చోటుచేసుకుంది. తిర్యాని మండలం నాయకపుగూడ చింతపల్లి గ్రామానికి చెందిన నాయిడి రాజేష్ (25), అదే గ్రామానికి చెందిన చేదం నగేష్ కలిసి బుగ్గ దేవాలయం జాతరకు వెళ్లారు. దర్శనం అనంతరం తెల్లవారుజామున రెండు గంటల సమయంలో ద్విచక్ర వాహనంపై తిరిగి వస్తుండగా బుగ్గగూడెం శివారులో బైక్ అదుపుతప్పి పడిపోయింది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన రాజేష్ సంఘటనా స్థలంలోనే ప్రాణాలు కోల్పోయాడు. వాహనాన్ని నడుపుతున్న నగేష్ అతివేగం, అజాగ్రత్తగా నడపడం వల్లే ప్రమాదం జరిగినట్లు పోలీసులు ప్రాథమికంగా గుర్తించారు. మృతుని మేనమామ చేనేని రాయమల్లు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. జాతరల సమయంలో రద్దీ ఎక్కువగా ఉంటుందని, వాహనదారులు వేగ నియంత్రణ పాటిస్తూ జాగ్రత్తగా ఉండాలని పోలీసులు సూచించారు.

## అయ్యప్పస్వామి ఆలయంలో పుష్కర మహోత్సవం

### జుక్కల్ ఎమ్మెల్యే లక్ష్మీ కాంతారావు



**ప్రజాపక్షం/పిట్లం:** జుక్కల్ నియోజకవర్గంలోని పిట్లం మండలకేంద్రంలో గల శ్రీ అయ్యప్ప స్వామి ఆలయంలో గురువారం పుష్కర మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేక కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు. అనంతరం పుష్కర మహోత్సవాలు భక్తుల్లో ఆధ్యాత్మిక భావనను పెంపొందించడంతో పాటు సమాజంలో శాంతి సామరస్యాలను మరింత బలపరుస్తాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అంతకుముందు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో వేదమంత్రాల సాక్షిగా ఆలయ అర్చకులు ఎమ్మెల్యేను దీవించారు. ఈ కార్యక్రమంలో పిట్లం మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు రాంరెడ్డి స్వామి, సర్పంచు శేఖర్, మోహన్‌రెడ్డి, నజీర్, నవీన్, ఆలయ కమిటీ సభ్యులు, నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

## బోరు వేయించిన సర్పంచ్

**ప్రజాపక్షం/నిజాంసాగర్:** నిజాంసాగర్ మండలంలోని అచ్చంపేట్ గ్రామసర్పంచు సంకు లక్ష్మయ్య గురువారం 10వ వార్డులో బోరు వేయించారు. ఈ కాలనీలో తాగునీటి ఇబ్బంది నెలకొని ఉండడంతో సర్పంచు ఎన్నికల సమయంలో లక్ష్మయ్య కాలనీవాసులకు బోరువేయిస్తానని హామీ ఇచ్చారు. ఈ నేపథ్యంలో తాను ఇచ్చిన మ ఆటకు కట్టుబడి బోరువేయించారు. దీంతో కాలనీవాసులు, ప్రజలు సంతోషం సవ్యక్తపర్చడమే కాకుండా సర్పంచుకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి తుకారాం, ఉపసర్పంచు రవీంధర్, కాంగ్రెస్ నాయకులు బలరాం, ప్రవీణ్, సంతోష్, డి.రాజు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత, నియమ నిబంధనలు పాటించాలి

### జిల్లా ఎంవిఐ నేహా

**ప్రజాపక్షం/గజ్వేల్:** రోడ్డుపై వాహనాలు నడిపించేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని జిల్లా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ నేహా పేర్కొన్నారు. గురువారం వర్గల్ మండల కేంద్రంలో అవగాహన కల్పించిన సందర్భంగా ఆమె మాట్లాడారు. రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా వాహనదారులు, విద్యార్థులు, డ్రైవర్లకు పలు సూచనలు చేశారు. ముఖ్యంగా వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ ధరించాలని, రోడ్డు భద్రత నియమాలను పాటిస్తే వాహనదారుల కుటుంబాలకు మేలు చేస్తుందని తెలిపారు. రోడ్డు భద్రత వారోత్సవాలను పురస్కరించుకుని జిల్లా రవాణా శాఖ ఇన్చార్జ్ అధికారి లక్ష్మణ్ ఆదేశాల మేరకు భద్రత నియమాలపై కల్పిస్తుండగా, రోడ్డు భద్రతపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. మద్యం సేవించి వాహనాలు నడుపరాదని, ద్విచక్ర వాహన దారులు హెల్మెట్ తప్పక ధరించాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడటం ద్వారా ఎంతో మంది మృత్యువాతపడుతున్నార ని ఆవేదన వ్యక్తం చేశారు. దీనినే దృష్టిలో పెట్టుకొని ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియమాలు పాటించాలని కోరారు. పాఠశాల ఇంచార్జి హెచ్ఎం మహిపాల్, జాఫర్ (అబ్బు), గణేష్, విద్యార్థులు, డ్రైవర్లు, ప్రజలు పాల్గొన్నారు.



# అభివృద్ధిని చూసి ఓటు వేయండి.. ఆదరిస్తే అభివృద్ధి చేసి చూపిస్తా

## నామినేషన్లు వేయడమే ఆలస్యం.. ప్రచారం షురూ




**ప్రజాపక్షం/మంచిర్యాల టౌన్ :** మంచిర్యాల కార్పోరేషన్‌లో నామినేషన్ల పర్వం రెండవ రోజు పూర్తి కావడం ఆలస్యం ఇక బిఫాంలు తమకే వస్తాయాని నమ్మకం కలిగిన అభ్యర్థులు పార్టీ అభ్యర్థిగా తానేనని ఇక వెంటనే ప్రచారాన్ని షురూ చేసేస్తున్నారు. మంచిర్యాల కార్పోరేషన్ పరిధిలోని 60 వార్డులకు గాను మొదటి రోజు 20 నామినేషన్లు దాఖలు కాగా రెండవ రోజు అధికంగానే నామినేషన్లు దాఖలు చేసారు. కొంత మంది ర్యాలీగా తమ వార్డులలో నిర్వహించి కలెక్టరేట్ వరకు బలపరిచే అభర్థితో వెళ్ళి నామినేషన్లు దాఖలు చేసుకున్నారు. ఇక నామినేషన్లు వేయడమే ఆలస్యం అన్నట్లు వార్డులలో ఓటర్ల వద్దకు ఇండ్లకే వెళ్తు తాను ఇంతకాలం చేసిన అభివృద్ధి పనులను గుర్తు చేస్తు మరో సారి అవకాశం ఇస్తే ఇంకా అధికంగా అభివృద్ధి, సంక్షేమ పనులు చేస్తానని అభయం ఇస్తున్నారు. ఇంకొంత మంది ఇప్పుడు నాకు కార్పోరేటర్‌గా అవకాశం కల్పిస్తే ఐదేళ్ళు డివిజన్‌లోని ప్రజలకు సేవ చేస్తానని ఓటర్లను ప్రసన్నం చేసుకునే పనిలో నిమగ్నమయ్యారు. గతంలో మున్సిపాలిటీలో ఉన్న వార్డులోని ఓట్లు ఈ సారి కార్పోరేషన్ కావడంతో వార్డుల్లో మార్పు రావడం, ఒక వార్డులోని ఓట్లు మరొక వార్డులోకి కలవడంతో ఇప్పుడు అభ్యర్థులంతా కొత్తగా చేరిన వార్డులోని ఓటర్లను ప్రసన్నం చేసుకునే పనిలో ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నారు. గతంలో చేసిన అభివృద్ధిని నూతనంగా కలిసిన డివిజన్ ఓటర్లకు వివరించే పనిలో పడ్డారు. అధికారికంగా అభ్యర్థుల ప్రకటన అయిన తర్వాత ప్రచారం చేస్తాము కానీ ఇప్పటి నుండి తమ డివిజన్‌లోని ఓటర్లను ఒసారి చుట్టి వస్తే ప్రచారం సమయంలో సులువు అవుతుందనే భావనలో అభ్యర్థులు ఉన్నారు. ఇప్పటి వరకు కాంగ్రెస్ పార్టీ నుండి కార్పోరేటర్ టిక్కెట్ రాని వారు బిఆర్‌ఎస్‌లో, బిజెపిలో చేరి టిక్కెట్ దక్కించుకునే పనిలో పడ్డారు. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేంసాగర్‌రావు ఆశీస్సులతో గెలుస్తామని టికెట్ దాదాపుగా ఖరారు అయిన అభ్యర్థులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఈ మూడు పార్టీల అభ్యర్థులు ఎవరికి వారు ధీమాగా ఉన్నప్పటికి వార్డులలో స్వచ్ఛందగా తాము పోటీ చేస్తే గెలుస్తామనే నమ్మకంతో ఈ సారి ఇండిపెండెంట్ అభ్యర్థులుకూడా బరిలో దిగుతున్నారు. మొత్తానికి మంచిర్యాల కార్పోరేషన్ మొదటిసారి ఎన్నికల్లో గెలుపు గుర్రాలను అధిష్ఠానం గుర్తించి బరిలో దింపే పనిలో పడితే గెలిచేందుకు నామినేషన్ వేసిన వెంటనే ఎవరికి వారు తమదైన శైలిలో ప్రచారం చేసి ఓటర్లను ప్రసన్నం చేసుకునే పనిలో అభ్యర్థులు సిద్ధమవుతున్నారు.

# విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు

## జిల్లా కలెక్టర్ హరిత



**ప్రజాపక్షం / ఆసిఫాబాద్ :** విధుల పట్ల నిర్లక్ష్యం వహించే సిబ్బందిని, సమయపాలన పాటించని అధికారులను ఉపేక్షించబోమని జిల్లా కలెక్టర్ కె. హరిత హెచ్చరించారు. గురువారం జిల్లా కలెక్టరేట్ సముదాయంలోని వివిధ శాఖల కార్యాలయాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. మహిళా శిశు సంక్షేమ శాఖ, జిల్లా ఖజానా, ముఖ్య ప్రణాళిక కార్యాలయం, సివిల్ సప్లై, వైద్య ఆరోగ్య శాఖతో పాటు రెవెన్యూ విభాగాలను సందర్శించిన కలెక్టర్ ఉద్యోగుల హాజరు రిజిస్టర్లను స్వయంగా తనిఖీ చేశారు. సమయానికి రాని సిబ్బంది వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే ప్రజలతో సహనంతో మెలగాలని, వారికి ఇబ్బంది కలగకుండా పనులు పూర్తి చేయాలని సూచించారు. కార్యాలయ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతూ, రికార్డులను సక్రమంగా నిర్వహించాలని స్పష్టం చేశారు. ఆలస్యంగా వచ్చే వారిని సిసి టీవీ ఫుటేజ్ ద్వారా గుర్తిస్తామని, ప్రతి ఒక్కరూ అంకితభావంతో పనిచేయాలని ఆదేశించారు. ఈ తనిఖీలో వివిధ శాఖల అధికారులు,పాల్గొన్నారు.

# మండలంలో జోరుగా అక్రమ మద్యం విక్రయాలు

**ప్రజాపక్షం / సిర్పూర్ టి :** సిర్పూర్ టి మండల పరిధిలో అక్రమ మద్యం విక్రయాలు జోరుగా సాగుతున్నాయి. వైన్స్ షాపుల నుండి అనధికారికంగా బెల్ట్ షాపులకు మద్యం సరఫరా అవుతుండటంతో పాటు కొన్ని గ్రామాల్లో కిరాణా షాపుల ముసుగులో విక్రయాలు నిర్వహిస్తున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అక్రమ మద్యం విక్రయాల వల్ల గ్రామీణ ప్రాంతాల్లో సామాజిక సమస్యలు పెరగడంతో పాటు కుటుంబాల ఆర్థిక స్థితిగతులు దెబ్బతింటున్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా యువత మద్యం అలవాటుకు బానిసలవుతుండటంతో వారి భవిష్యత్తుపై ప్రభావం పడుతోందని ప్రజలు వాపోతు న్నారు. బెల్ట్ షాపుల కారణంగా గ్రామాల్లో తరచూ గొడవలు, అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నాయని, దీనివల్ల మహిళలు, వృద్ధులు భయాందోళనకు గురవుతున్నారని పేర్కొంటున్నారు. ఇప్పటికైనా ఎక్సైజ్, పోలీస్ అధికారులు స్పందించి మండలంలో ప్రత్యేక తనిఖీలు నిర్వహించి అక్రమ మద్యం విక్రయాలపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# సిఎంపిఎఫ్ ఆన్‌లైన్ పోర్టల్ అభినందనీయం

## శ్రీరాంపూర్ ఏరియా జిఎం శ్రీనివాస్

**ప్రజాపక్షం / శ్రీరాంపూర్ :** సింగరేణి ఉద్యోగుల సిఎంపిఎఫ్ సేవలను మరింత సులభతరం చేసేందుకు ఆన్‌లైన్ పోర్టల్‌ను అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయమని శ్రీరాంపూర్ ఏరియా జిఎం మునిగంటి శ్రీనివాస్ తెలిపారు. గురువారం శ్రీరాంపూర్ జిఎం కార్యాలయంలోని సమావేశ మందిరంలో సిఎంపిఎఫ్ ఆన్‌లైన్ పోర్టల్ (సి కేర్)పై ఆయన ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ ఈ పోర్టల్ ద్వారా ఉద్యోగులు తమ సిఎంపిఎఫ్ ఖాతా వివరాలను వేగంగా, సులభంగా తెలుసుకునే వీలుంటుందని పేర్కొన్నారు. అనంతరం సిఎంపిఎఫ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సుదర్శన్ మాట్లాడుతూ ఉద్యోగుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని పోర్టల్‌ను ప్రారంభించామని, దీనివల్ల సెటిల్మెంట్లు త్వరితగతిన పూర్తి చేయడానికి అవకాశం



ఉంటుందని వివరించారు. ఈ సమావేశంలో అసోసియేట్ డైరెక్టర్ మోహిత్ వేద్, రీజనల్ కమిషనర్లు హరి పచౌరీ, డాక్టర్ గోవర్ధన్ పాల్గొని పోర్టల్ వినియోగంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు సంఘం బ్రాంచ్ సెక్రటరీ బాజీ సైదా, డిజిఎం ఎస్ అనిల్ కుమార్, ఎటిబి అధికారి ఎస్ సురేందర్, వివిధ గనుల సంక్షేమ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# రోడ్డు నిబంధనలు పాటించి ప్రాణాలు కాపాడుకోవాలి

## డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ రవీందర్ గౌడ్

**ప్రజా పక్షం / కాగజ్ నగర్ :** ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు, రవాణా చట్టాలపై కనీస అవగాహన కలిగి ఉండాలని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ రవీందర్ గౌడ్ సూచించారు. జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా గురువారం కాగజ్ నగర్ పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, అధ్యాపక బృందంతో ఆయన రోడ్డు భద్రతా నియమాలపై ప్రమాణం చేయించారు. అనంతరం రవీందర్ గౌడ్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను విద్యార్థులకు వివరించారు. వాహనాలు నడిపేటప్పుడు అజాగ్రత్తగా ఉండకూడదని, చిన్న పొరపాటు ప్రాణాపాయంతో పాటు కుటుంబాలకు తీరని నష్టం కలిగిస్తుందని కళాశాల ప్రిన్సిపాల్ ఎంఎస్కె శ్రీదేవి పేర్కొన్నారు. వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ లక్ష్మీ నరసింహం ట్రాఫిక్ నియమాలపై కవితను వినిపించారు. ఈ కార్యక్రమంలో రీజనల్ ట్రాన్స్‌పోర్ట్ ఆఫీసర్ శంకర్ నాయక్, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు చంద్రశేఖర్, విక్రమ్, రాజశేఖర్, కె రామచంద్ర నాయక్, కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ తూడూరు దత్తాత్రేయ, కోఆర్డినేటర్ దుర్గం జనార్ధన్, విద్యార్థులు పాల్గొన్నారు.




# ఎస్‌పిఎం ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం




**ప్రజాపక్షం / కాగజ్ నగర్ :** కాగజ్ నగర్ మండలంలోని కోసిని గ్రామ పరిధిలో గల డాడనగర్‌లో సిర్పూర్ పేపర్ మిల్స్ యాజమాన్యం ఆధ్వర్యంలో గురువారం ఉచిత ఆరోగ్య శిబిరం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ వాసాకే పుల్లాబాయ్ అధ్యక్షతన జరిగిన ఈ శిబిరానికి గ్రామస్తుల నుండి విశేష స్పందన లభించింది. ఎస్‌పిఎం వైద్యులు డాక్టర్ శశిధర్ రెడ్డి రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. గ్రామీణ ప్రాంతాల్లోని పేద ప్రజలకు వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా ఈ శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఎస్‌పిఎం జనరల్ మేనేజర్ ఎంఎస్ గిరి, ఎలక్ట్రికల్ మేనేజర్ గిరి బాబు, సిఎస్ఆర్ మేనేజర్ రేవతి పర్యవేక్షణలో వైద్య సిబ్బంది సుశీల, శివ, విజయ్ కుమార్, వాణి సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సాజిద్, మాలి సంఘం మండల్ జనరల్ సెక్రెటరీ హనుమంతు, గ్రామ పెద్దలు వడై రవి, రామయ్యా, శ్రీనివాస్, కేశవ్ పాల్గొన్నారు.

# క్రీడలతో మానసిక వికాసం

## ఎంపిడిఓ జాగర్లమూడి ప్రసాద్

**ప్రజాపక్షం / దండేపల్లి :** క్రీడలతో మానసిక వికాసం సాధ్యమవుతుందని దండేపల్లి మండల పరిషత్ అభివృద్ధి అధికారి జాగర్లమూడి ప్రసాద్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో నిర్వహించిన ముఖ్యమంత్రి కప్ మండల స్థాయి పోటీలను ఆయన ప్రారంభించారు. విద్యార్థులు సంపూర్ణ ఆరోగ్యంగా ఉన్నప్పుడే చదువులో చురుగ్గా రాణించగలరని తెలిపారు. మండల స్థాయి క్రీడల్లో ప్రతిభ కనబరిచిన వారు ఉన్నత స్థాయికి ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. ఉప సర్పంచ్ సిరికొండ నవీన్, ఆర్‌జిపిఎస్‌ఆర్ జిల్లా అధ్యక్షుడు గడ్డం త్రిమూర్తి, మాజీ ఎంపిటిసి సభ్యుడు ముత్యాల శ్రీనివాస్, మండల పరిషత్ సీనియర్ అసిస్టెంట్ అరుణ్, మండల క్రీడాకారులు పాల్గొన్నారు.

# కార్మికుల ఆరోగ్య పరిరక్షణకే అగ్ర ప్రాధాన్యం

## ఏరియా జనరల్ మేనేజర్ ఎన్ రాధాకృష్ణ

**ప్రజాపక్షం / మందమర్రి :** సింగరేణి యాజమాన్యం కార్మికుల ఆరోగ్య పరిరక్షణకు అత్యున్నత ప్రాధాన్యత ఇస్తోందని మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణ అన్నారు. గురువారం మందమర్రి పట్టణంలోని కెకె 1 డిస్పెన్సరీ ఆవరణలో నూతనంగా నిర్మించిన ఫిజియోథెరపీ కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మందమర్రి ఏరియాలోని ప్రస్తుత కార్మికులతో పాటు రిటైర్డ్ కార్మికులకు కూడా ఈ కేంద్రం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని, ప్రతి సమస్యకు మందులే పరిష్కారం కాదని, కీళ్ల నొప్పులు వంటి




సమస్యలకు ఫిజియోథెరపీ ద్వారా ఉపశమనం లభిస్తుందని తెలిపారు. గుర్తింపు కార్మిక సంఘం ఏరియా కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ మాట్లాడుతూ డిస్పెన్సరీలో అన్ని రకాల రక్త పరీక్షలు నిర్వహించేలా చూడాలని కోరారు., రిటైర్డ్ కార్మికుల సంఘం నాయకులు వాదాల శంకర్, దాసరి రామన్న, కంబాల రాజనర్సు పాల్గొన్నారు.

# మేడారం వెళ్ళనేని భక్తులకు ఆర్టీసి ద్వారా ప్రసాదం

**ప్రజాపక్షం/మంచిర్యాల టౌన్ :** వనదేవతల జాతర మేడారం సమ్మక్క సారలమ్మ జాతరకు వెళ్ళి మొక్కులు చెల్లించుకోలేని భక్తులకు తెలంగాణ ఆర్టీసి సంస్థ ఇంటి వద్దకే మేడారం ప్రసాదంను పంపించే అవకాశాన్ని కల్పిస్తుంది. ఇందులో భాగంగా ఈ రోజు నుండి ప్రారంభమైన జాతర అమ్మవార్ల ప్రసాదంను ఆర్టీసి కార్గో ఇంటి వద్దకే పంపించే కార్యక్రమంను ప్రారంభించింది. తెలంగాణ ఆర్టీసి కార్గో వెబ్‌సెట్‌లో బుక్ చేసుకుంటే ఇంటి వద్దకే ప్రసాదం ఇస్తున్నామని మంచిర్యాల ఆర్టీసి డిపో మేనేజర్ టి. శ్రీనివాస్ తెలిపారు. ఈ అవకాశాన్ని ఫిబ్రవరి 5వ తేదీ వరకు ఆర్టీసి కార్గొ కల్పిస్తున్నామని ఇంకా మేడారం సమ్మక్క సారలమ్మ జాతర ప్రసాదం కావాల్సిన భక్తులు 9866771482 నంబర్‌ను సంప్రదించాలని ఆయన కోరారు.

# ఎస్‌సి విద్యార్థుల ఉపకార వేతనాల నమోదు వేగవంతం చేయాలి

## జిల్లా అదనపు కలెక్టర్ చంద్రయ్య

**ప్రజాపక్షం / నస్పూర్ :** జిల్లాలో 5వ తరగతి నుండి 10వ తరగతి వరకు చదువుతున్న షెడ్యూల్డ్ కులాల విద్యార్థుల ప్రీ మెట్రిక్ ఉపకార వేతనాల వివరాలను వెంటనే ఆన్ లైన్ లో నమోదు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ చంద్రయ్య సూచించారు. గురువారం నస్పూర్ లోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో విద్యాశాఖ, బ్యాంకింగ్, తపాలా శాఖ అధికారులతో కలిసి ఆయన సమీక్ష నిర్వహించారు. ఆర్థిక సంవత్సరం ముగుస్తున్నందున వంద శాతం దరఖాస్తుల నమోదు ప్రక్రియను ఐదు రోజుల్లోగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజీవ్ విద్యా దీవెన పథకం కింద ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో 9, 10 తరగతులు చదువుతున్న ఎస్‌సి విద్యార్థులకు 3,500 రూపాయలు నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో 5 నుండి 8వ తరగతి చదువుతున్న బాలికలకు 1,500 రూపాయలు, బాలురకు 1,000 రూపాయల చొప్పున అందజేయనున్నట్లు వివరించారు. అర్హులైన విద్యార్థులు మీసేవా ద్వారా పొందిన కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలతో పాటు ఆధార్ అనుసంధానమైన బ్యాంకు లేదా పోస్టల్ ఖాతా వివరాలను ఈపాస్ వెబ్ సైట్ లో నమోదు చేయాలని సూచించారు. ధ్రువీకరణ పత్రాలు లేని విద్యార్థులకు వాటిని మంజూరు చేసే బాధ్యతను తహసీల్దార్లు, వసతి గృహ సంక్షేమ అధికారులు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు చాతరాజుల దుర్గాప్రసాద్, జిల్లా విద్యాధికారి యాదయ్య, జిల్లా లీడ్





బ్యాంక్ మేనేజర్ తిరుపతి, తపాలా శాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

# మండల ఉత్తమ తహసీల్దార్‌గా ఎజాజ్ అహ్మద్ ఖాన్‌కు ఘన సన్మానం



**ప్రజాపక్షం/దిలావర్‌పూర్ :** మండల ఉత్తమ తహసిల్దార్‌గా అవార్డు పొందిన సందర్భంగా దిలావర్‌పూర్ తహసిల్దార్ ఎజాజ్ అహ్మద్ కాన్ ని రేషన్ డీలర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.విధి నిర్వహణలో ఆయన కనబరుస్తున్న చొరవ,ప్రజలకు అందిస్తున్న సేవలకు గుర్తింపుగా ఈ పురస్కారం లభించడం పట్ల డీలర్లు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా తహసిల్దార్ కార్యాలయంలో అయనకు శాలువా కప్పి పూలమాలలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్స్ అసోసియేషన్ మండల అధ్యక్షుడు కస్తూరి చిన్నయ్య మాట్లాడుతూ..తహసిల్దార్ ఎజాజ్ అహ్మద్ ఖాన్ నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ,మండల అభివృద్ధికి,ప్రజా సమస్యల పరిష్కారానికి,కృషి చేస్తున్నారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో అసోసియేషన్ నాయకులు రాజేశ్వర్,సుభాష్,కంప్యూటతర్ ఆపరేటర్ సంతోష్‌తో పాటు మండలంలోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన రేషన్ డీలర్లు,రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయికి ఎంపికైన ఆల్ఫోర్స్ విద్యార్థి అర్నావ్

## కలెక్టర్ అభిలాష అభినవ్



**ప్రజాపక్షం/బైంసా :** గత నెలలో కామారెడ్డిలో జరిగిన రాష్ట్రస్థాయి సైన్స్ ఫెయిర్ ఎగ్జిబిషన్లో నిర్మల్ జిల్లా నుండి జాతీయ స్థాయికి ఎంపికైన అల్ఫోర్స్ పాఠశాల విద్యార్థి కులకర్ణి అర్నావ్ పదవ తరగతి గైడ్ టీచర్ దత్తాత్రి నీ ఈ రోజు నిర్మల్ జిల్లా కలెక్టర్ ఆఫీసులో అభిలాష అభినవ్ అభినందించారు.జాతీయస్థాయిలో కూడా మొదటి స్థానంలో వచ్చి జిల్లాకి పేరు తీసుకురావాలని కోరారు.ఈ కార్యక్రమంలో నిర్మల్ జిల్లా డిఈఓ భోజన్న,ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మేడారం భక్తులు తగు జాగ్రత్తలు పాటించాలి

## జిల్లా మాస్ మీడియా అధికారి వెంకటేశ్వర్

**ప్రజాపక్షం / నస్పూర్ :** మేడారం శ్రీ సమ్మక్కసారలమ్మ జాతరకు వెళ్లే భక్తులు తగు ఆరోగ్య జాగ్రత్తలు పాటించాలని జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్ సూచించారు. మంచిర్యాల జిల్లా నస్పూర్ శ్రీరాంపూర్ బస్టాండ్ ప్రాంతంలో ఆర్‌టిసి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా భక్తులకు ఆరోగ్య అంశాలపై అవగాహన కల్పించారు. జాతరకు పెద్ద ఎత్తున భక్తులు వస్తున్నందున ముఖ్యంగా వృద్ధులు, గర్భవతులు, చిన్న పిల్లల విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. పరిశుభ్రమైన మంచినీటిని మాత్రమే తాగాలని, వంటలకు కూడా వాటినే ఉపయోగించాలని, దుమ్ము ధూళి పడిన, ఈగలు వాలిన ఆహార పదార్థాలను తినకూడదని హెచ్చరించారు. భోజనానికి ముందు చేతులు శుభ్రంగా కడుక్కోవాలని, ఏదైనా



ఆరోగ్య సమస్య తలెత్తితే గద్దెల సమీపంలో ఉండే ప్రభుత్వ ఉచిత వైద్య శిబిరాల్లో చికిత్స పొందాలని, అత్యవసర సేవల కోసం 108 కు కాల్ చేయాలని సూచించారు. భక్తులందరూ అవగాహనతో ఉండి వ్యాధుల బారిన పడకుండా అమ్మవార్లను దర్శించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ మమత, బైంసా డిపో ఎడిసి నర్సారెడ్డి, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ కేశవరెడ్డి, ఆరోగ్య కార్యకర్త ఉమా కుమారి, ఆశా కార్యకర్త సుధారాణి పాల్గొన్నారు.

# మీడియా మాధ్యమాల్లో వచ్చే ఎన్నికల వార్తలపై నిఘా ఉంచాలి

## జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ప్రింట్,ఎలక్ట్రానిక్ మీడియా మాధ్యమాలలో వచ్చే రాజకీయ వార్తలపై పటిష్ట నిఘా ఉంచాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఆదేశించారు.గురువారం కలెక్టరేట్లోని డిపిఆర్ఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సర్టిఫికేట్ అండ్ మానిటరింగ్ కమిటి(మీడియా సెంటర్)ను జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్,అదనపు కలెక్టర్(రెవెన్యూ)కిషోర్ కుమార్,డిపిఆర్ఓ విష్ణువర్ధన్ తో కలిసి రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు.డిపిఆర్ఓ కార్యలయానికి వచ్చిన కలెక్టర్ కు డిపిఆర్ఓ పూల మొక్కను అందించి స్వాగతం పలికారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,రోజువారీగా వార్త పత్రికలు,లోకల్ చానళ్లలో వచ్చే వార్తలను ప్రతిరోజు నిశితంగా గమనిస్తూ ఉండాలని అన్నారు.అనుమానిత పె



యిడ్ న్యూస్ వివరాలు నమోదు చేయాలని అన్నారు.అన్ని రకాల రిజిస్టర్లను జాగ్రత్తగా నమోదు చేయాలని పేర్కొన్నారు.వివిధ రకాల సామాజిక మాధ్యమాల్లో వచ్చే వార్తలపై నిఘా ఉంచాలని తెలిపారు.ఈ మీడియా సెంటర్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్,ఇతర అధికారులు,సిబ్బంది,పాల్గొన్నారు.

# కంట్రోల్ రూమ్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి

## ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలి..

## జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్..



**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ సిబ్బంది అత్యంత అప్రమత్తంగా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఆదేశించారు.గురువారం ఆమె కలెక్టరేట్‌లోని కంట్రోల్ రూమ్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా నామినేషన్ కేంద్రాల్లో జరుగుతున్న ప్రక్రియను వెబ్ కాస్టింగ్ ద్వారా ప్రత్యక్షంగా వీక్షించి,అధికారులకు పలు సూచనలు చేశారు.ఎన్నికల నిర్వహణలో ఎదురయ్యే సమస్యలు,ఫిర్యాదుల పరిష్కారం కోసం కలెక్టరేట్‌లో ప్రత్యేక హెల్ప్ లైన్ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు.ప్రజలు ఎవరైనా 9100577132 నంబర్‌కు ఫోన్ చేసి తమ ఫిర్యాదులను తెలియజేయవచ్చని సూచించారు.కంట్రోల్ రూమ్‌కు వచ్చే ప్రతి ఫోన్ కాల్‌ను సిబ్బంది స్వీకరించాలని,ఫిర్యాదుల వివరాలను రిజిస్టర్‌లో నమోదు చేసి,సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి వెంటనే పరిష్కరించాలని సూచించారు.ఎన్నికల విధుల్లో ఎటువంటి అలసత్వం వహించినా చర్యలు తప్పవని హెచ్చరించారు.ఈ తనిఖీలో అదనపు కలెక్టర్(రెవెన్యూ)కిషోర్ కుమార్,ఈడీఎం నదీమ్,కంట్రోల్ రూమ్ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ముగిసిన సీఎం కప్ క్రీడలు

**ప్రజాపక్షం/దిలావర్పూర్ :** మండలంలోని న్యూ లోలం గ్రామపంచాయతీ పరిధిలో సీఎం కప్ రెండవ విడత క్రీడలు అత్యంత ఉత్సాహంగా,విజయవంతంగా నిర్వహించబడ్డాయి.మండల స్థాయి క్రీడాకారుల నైపుణ్యాన్ని ప్రోత్సహించేందుకు నిర్వహించిన ఈ పోటీల్లో గెలుపొందిన క్రీడాకారులకు ముఖ్య అతిథుల చేతుల మీదుగా అవార్డులు,పథకాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో నిర్మల్ జిల్లా పరిషత్ సీఈఓ డి.శంకర్ ముఖ్య అతిథిగా పాల్గొని క్రీడాకారులను అభినందించారు.దిలావర్పూర్ ఎంపీడీవో ఎస్.అరుణ రాణి,మండల విద్యాధికారి సదానందం, లిటిల్ స్కాలర్ హైస్కూల్ ప్రిన్సిపాల్ డి.సురేష్ కుమార్,న్యూ లోలం సర్పంచ్ శ్రీలత,పీఈటీలు అంబాజీ,ఆర్.రాజు,వివిధ గ్రామ పంచాయతీల కార్యదర్శులు ఈ కార్యక్రమంలో పాల్గొనిక్రీడాకారులను ఉత్సాహపరిచారు. క్రీడల ద్వారా యువతలో క్రమశిక్షణ పట్టుదల పెరుదుతాయని ఈ సందర్భంగా అదికారులు పేర్కొన్నారు.



# నిర్మల్ మున్సిపల్ ఎన్నికలు

## ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) అభ్యర్థుల నామినేషన్

**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** తెలంగాణలో జరగనున్న మున్సిపల్ ఎన్నికల సందడి మొదలైంది.నిర్మల్ పట్టణంలో ఆమ్ ఆద్మీపార్టీ(ఆప్)తన ఉనికిని చాటుకుంటూ ఎన్నికల బరిలోకి దిగింది.పట్టణంలోని 7,14,42 వార్డులకు సంబంధించి పార్టీ అభ్యర్థులు గురువారం అధికారికంగా తమ నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు.తెలంగాణ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ సయ్యద్ హైదర్ ఆధ్వర్యంలో ఈ నామినేషన్ల కార్యక్రమం ఘనంగా జరిగింది.ఈ సందర్బంగా సయ్యద్ హైదర్ మాట్లాడుతూ..ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఆమ్ ఆద్మీ పార్టీ పనిచేస్తుందని పేర్కొన్నారు.అవినీతి రహిత పాలన,పారదర్శకమైన పరిపాలనను ప్రజలకు అందించడమే తమ పార్టీ ఉద్దేశమని,నిర్మల్ పట్టణ అభివృద్ధికి ఆమ్ఆద్మీ పార్టీ ఒక నిజమైన ప్రత్యామ్నాయంగా నిలుస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.వార్డుల వారీగా నామినేషన్లు దాఖలు చేసిన అభ్యర్థులు,వార్డ్ నంబర్ 7 రేష్మా బేగం,14 వార్డ్‌నంబర్ షబానా బేగం,42 అబ్దుల్ వాహెద్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ బైండ్ల శ్రీనివాస్,జనరల్ సెక్రటరీ సీ.హెచ్.వినోద్,ట్రెజరర్ అబ్దుల్ సాదిక్ తో పాటు నాయకులు అర్జుమంద్,శేక్ అలీం,ఇతర కార్యకర్తలు పాల్గొని అభ్యర్థులకు తమ మద్దతు ప్రకటించారు.సామాన్యుల పక్షాన పోరాడేందుకు సిద్ధంగా ఉన్న తమ అభ్యర్థులను ప్రజలు ఆశీర్వదించాలని నాయకులు కోరారు.

# అనుమతులు లేకుండా మొరం తరలిస్తున్న 5 టిప్పర్లు సీజ్

**ప్రజాపక్షం/బోథ్ :** బుధవారం రాత్రి సమయంలో బోథ్ మండల కేంద్రంలోని డేరాగ్రామ శివరం టీవీటి లో ఎలాంటి అనుమతులు లేకుండా మోరాన్ని టిప్పర్లలో తరలిస్తున్న సమాచారం మేరకు బోథ్ ఎస్సై పురుషోత్తం తన సిబ్బంది కానిస్టేబుల్స్ సాయి కృష్ణా,శ్రీకాంత్,సుధాకర్‌లతో కలిసి రైడ్ నిర్వహించి 5 టిప్పర్లను పట్టుకుని పోలీస్ స్టేషన్ తరలించడం జరిగినది. అట్టిత 5 టిప్పర్ల పై దొంగతనం కేసు నమోదు చేయడం జరిగింది.



# జాతీయస్థాయికి ఎంపిక



**ప్రజాపక్షం/నేరడిగొండ :** తెలంగాణ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో గత నెలలో నిర్వహించిన రాష్ట్రస్థాయి పోటీల్లో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా తరపున సాఫ్ట్ బాల్ క్రీడలలో ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయి పోటీలకు కేజీబీవీ పాఠశాల విద్యార్థిని కల్లూరి హరిత,ఎంపికైనట్టు ఎస్.ఓ రజిత తెలిపారు.ఈ సందర్భంగా ఆమె ను ఉమ్మడి జిల్లా క్రీడా సమాఖ్య కార్యదర్శి బి.బాబురావు,పాఠశాల ఉపాధ్యాయ బృందం మండలంలోని నాయకులు తదితరులు అభినందించారు.